## అన్నాబావు సాఠే ఆశయ సాధనకు కృషి చేయాలి



జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ముక్రా (కే) మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి

ఇచ్చోడ, ఆగస్టు 1 : ప్రతి ఒక్కరూ అన్నాబావు సాఠే ఆశయ సాధనకు కృషి చేయాలని ముక్రా(కే) తాజామాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి అన్నారు. గురువారం మండలంలోని ముక్రా(కే) గ్రామంలో అన్నబావు సాఠే జయంతి నిర్వహించారు. జెండా ఎగుర వేసి, మహనీయులు ఛత్రపతి శివాజీ మహారాజ్, బాబా సాహెబ్ అంబేద్కర్, అన్నాబావు సాఠే చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గె సుభాష్, అన్నాబాబు సాఠే జిల్లా ఉపాధ్యక్షులు సూర్య కాంత్, దళిత జిల్లా అధ్యక్షులు శేఖర్, తిరుపతి, మాధవ, విఠల్, మధుకర్, జైపాల్, మారోతి, అశోక్, బబన్, దేవిదాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ముథోల్, తానూర్, ఉట్నూర్‌రూరల్, లోకేశ్వరం, ఆగస్టు 1 :** ముథోల్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, తానూర్ మండలంలోని భోసి గ్రామంలో నాయకులు, ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్‌లో అన్నాభావు సాఠే కమిటీ ఆధ్వర్యంలో, లోకేశ్వరం మండలంలోని పుస్పూర్‌లో అన్నబావు సాఠే ముథోల్ నియోజకవర్గ సభ్యులు అన్న బావు సాఠే జయంతి వేడుకలను నిర్వహించారు.

## తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

**నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు1:** పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు తప్పనిసరిగా తాగించాలని ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్ వైజర్లు సూచించారు. గురువారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ప్రారంభించారు. తల్లిపాలు, ముర్రుపాలు, పోషకాహారం, మాతా శిశు సంరక్షణ చర్యలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. పలు చోట్ల ర్యాలీలు తీశారు.



తల్లి పాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

## తహసీల్దార్ వేధింపులతో విధుల బహిష్కరణ



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

కడెం, ఆగస్టు 1 : తహసీల్దార్ వేధిస్తున్నాడని మూకుమ్మడిగా సెలవు పెట్టి విధులను బహిష్కరిస్తున్నామని కార్యాలయ సిబ్బంది తెలిపారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా కడెం తహసీల్దార్ సుజాతారెడ్డి డీటీ, ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్, ఏంసీ, ఇతర సిబ్బందితో అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తహసీల్దార్ గిరిజనులైన తమను చిన్న చూపు చూస్తున్నారని డీటీ శంకర్, సీనియర్ అసిస్టెంట్ నాగోరావ్ మండిపడ్డారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా.. తను ఎవరిని వేధింపులకు గురిచేయలేదని, విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించడంతోనే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, తక్కన్న, ఎంసీ ఉమాజీ పాల్గొన్నారు.




















